**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 221 గురువారం, మార్చి 13, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# రాష్ట్రాన్ని ఆదర్శంగా మారుద్దాం

**బడ్జెట్ భేటీ సందర్భంగా ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**తెలంగాణ కేవలం పురోగమించడమే కాకుండా రూపాంతరం చెందుతోంది**

**అన్ని వర్గాల సంక్షేమానికి, సుస్థిర పురోగతికి ప్రభుత్వం బాటలు వేస్తోంది..**

**యువత, మహిళల సాధికారత కోసం పథకాలు, కార్యక్రమాలు**

**రేపటి తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవబోతోంది**

**యువ, డైనమిక్ సీఎం సారథ్యంలో ప్రభుత్వానిది దృఢమైన సంకల్పమన్న గవర్నర్**

హైదరాబాద్: 'తెలంగాణ కేవలం పురోగమించడమే కాకుండా రూపాంతరం చెందుతోంది. సమ్మిళితత్వం, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ అనే విజన్.. సాహసోపేత సంస్కరణలు, ప్రజా కేంద్రీకృత సుపరిపాలన, నిర్ణయాత్మక నాయకత్వంతో సాకారమవుతోంది. అన్ని వర్గాల సంక్షేమానికి, సుస్థిర పురోగతికి ప్రభుత్వం బాటలు వేస్తోంది సమానత్వం, పురోగతిలో దేశానికి దిక్సూచి అయ్యే తెలంగాణ నిర్మాణానికి సంఘటితంగా, విశ్వాసంతో, స్థిరమైన నిబద్ధతతో అందరం కలిసి ముందుకు సాగుదాం..' అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో బుధవారం ఉదయం ఉభయసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి అమలు, లక్ష్యాలు, ప్రభుత్వ విజయాలను వివరించారు. గవర్నర్ మాట్లాడుతున్నంతసేపు ప్రధాన ప్రతిపక్ష సభ్యులు నిరసన నినాదాలు చేస్తూనే ఉన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చేయి చూపటం ద్వారా పలుమార్లు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. మరోవైపు గవర్నర్ కీలకాంశాలను ప్రస్తావించినప్పుడల్లా..అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం ప్రకటించారు. గవర్నర్ 35 నిమిషాల పాటు ఆంగ్లంలో ప్రసంగించారు. 'రాష్ట్రంలోని ప్రతి పౌరుడు కలలుగన్న దిశలో పురోగమించేందుకు అవసరమైన అవకాశాలను కల్పించే నిబద్ధతకు అద్దం పట్టేదిగా ఈ బడ్జెట్ సమావేశం ఉండనుంది. తెలంగాణ రాష్ట్రానికి రైతాంగమే ప్రాణం. మన ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేందుకు వారి కృషే కీలకం. అలాంటి రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. తొలుత హామీ ఇచ్చినట్టుగా

(మిగతా 2వ పేజీలో)

# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం చంద్రబాబు



**మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం**

**డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తామని వెల్లడి**

**మహిళా భద్రతకు శక్తి యాప్, 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరణ**

మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారతపై ఆయన మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. అమరావతి నేడు నిలబడి ఉందంటే అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు. మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు

(మిగతా 2వ పేజీలో)



# టీచర్లకు ఇక యాప్‌ల భారం ఉండదు: మంత్రి నారా లోకేశ్

**ఉపాధ్యాయులపై కేసుల ఎత్తివేతకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని వెల్లడి**

**12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారన్న లోకేశ్**

**జీవో 117 రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టీకరణ**

**ఏప్రిల్ 24 తరువాత కొత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు**

రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో నేడు స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకు రావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాది : రేవంత్

**నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి**

**కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి**

**ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న**



తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి

(మిగతా 2వ పేజీలో)



# ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

**స్టేచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి**


**ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు**

**ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత**



# కేటీఆర్‌పై కోడ్ ఉల్లంఘన కేసు కొట్టివేత

# రాష్ట్రాన్ని ఆదర్శంగా మారుద్దాం



రూ.2 లక్షలు చొప్పున పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. రూ.20,616.89 కోట్ల మొత్తంతో 25.35 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. రైతు భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఎన్నడూ లేని విధంగా సహాయం చేస్తూ ఏడాదికి రూ.12 వేలను సమకూరుస్తోంది. 566 రైతు వేదికలను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. సన్న రకం వరి ధాన్యానికి కింటాల్‌కు రూ.500ల బోనస్ చొప్పున రూ.1,206.44 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్ట పరిచేందుకు తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేసింది..' అని గవర్నర్ చెప్పారు.

### గేమ్ ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం

'బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మహాలక్ష్మి పథకం గేమ్ ఛేంజర్‌గా మారింది. ఇప్పటివరకు మహిళలకు రూ.5,005.95 కోట్లు ఆదా చేసింది. ఇటీవలే ఆమోదించిన ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సాయ లక్ష్యంతో లక్షమంది మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తయారు చేస్తోంది. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందిస్తోంది. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది. మహిళా సంఘాలకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్రాజెక్టులను కేటాయించింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారతనివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఏడాదిలో 55 వేల మంది ప్రభుత్వోద్యోగాలు పొందారు. ఇది ఎన్నడూ సాధించని విజయం. ప్రపంచ స్థాయి అథ్లెట్లను తయారు చేయడానికి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సమీకృత గురుకులాల ప్రారంభంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమవుతోంది. పోలీసు సిబ్బంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి రంగారెడ్డి జిల్లాలో యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ఏర్పాటు చేస్తోంది..' అని గవర్నర్ తెలిపారు.

### బీసీలకు 42% రిజర్వేషన్లకు, ఎస్సీ వర్గీకరణకు బిల్లులు

'రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేత మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణ కోసం ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టనుంది. అత్యంత అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఎస్సీ కులాలకు రిజర్వేషన్ ప్రయోజనాలను మరింత న్యాయోచితంగా, సమతుల్యంగా అందించడమే దీని ఉద్దేశం..' అని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు.

### దావోస్‌లో 'తెలంగాణ రైజింగ్'

'దావోస్‌లో తెలంగాణ రైజింగ్ డెలిగేషన్ 49,500 మందికి ఉద్యోగాలను కల్పించేలా రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య భారీగా పెరిగేలా పర్యాటక రంగాన్ని ప్రభుత్వం సమగ్రంగా అభివృద్ధి చేయనుంది. ఇందుకు ప్రత్యేక పర్యాటక విధానాన్ని సిద్ధం చేసింది. భూ పరిపాలనను క్రమబద్ధీకరించడానికి, పౌరులందరికీ భూ భద్రతను కల్పించడానికి, భూ వివాదాలను తగ్గించడానికి, భూ రికార్డులలో పారదర్శకతను పెంపొందించడానికి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. సుస్థిర ప్రపంచ శ్రేణి నగర నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయబోతోంది..' అని గవర్నర్ చెప్పారు.

### ప్రతి కేటాయింపు వెనుక ప్రజల ఆకాంక్షలు

'బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదు. ప్రభుత్వ భవిష్యత్తు ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబం. మన పాలసీలను, కార్యక్రమాలను, సంక్షేమ చర్యలను తెలియజేసే ఒక ఆర్థిక నమూనా. కొన్నిసార్లు అంకెలు భయపెట్టినప్పటికీ, ప్రతి కేటాయింపు వెనుక ప్రజల ఆకాంక్షలు ఉంటాయని గుర్తించాలి. యువ, డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వ సంకల్పం దృఢమైంది. ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ ప్రజల సాధికారతకు, సమ్మిళిత వృద్ధి కోసం ఉద్దేశించిందే. ప్రస్తుత తెలంగాణ అవకాశాలు, అభివృద్ధి, సాధికారతగల రాష్ట్రంగా ఉంది. రేపటి తెలంగాణ మరింత ఉజ్వలంగా, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞాన వినూత్నత, సామాజిక న్యాయంలో అగ్రగామిగా నిలవబోతోంది. డాక్టర్ అబ్దుల్ కలామ్ అన్నట్లు "కలలు కనండి, కలలు ఆలోచనలుగా మారుతాయి, ఆ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి". ప్రజల కలలను ఈ ప్రభుత్వం విశ్వసిస్తుంది, విజన్, సంకల్పం, కార్యాచరణ ద్వారా వాటిని వాస్తవాలుగా మారుస్తుంది..' అని గవర్నర్ చెప్పారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఏర్పాటు చేయడాన్ని, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు తదితర అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు.

# ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం చంద్రబాబు

అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి, 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు. 2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు. వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు.

63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హోమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు. చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో వీడియోలు... ఇద్దరి అరెస్టు



**కేసు వివరాలను వెల్లడించిన సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్**

**ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**

**పల్స్ టీవీ ఇంటర్వ్యూలో గుర్తు తెలియని వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడి**

**ఉద్దేశపూర్వకంగా ఈ వ్యాఖ్యలు చేయించినట్లు విచారణలో వెల్లడైందన్న అడిషనల్ సీపీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వీడియోల వ్యవహారంలో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్ ద్వారా ముఖ్యమంత్రిని తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాశ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పల్స్ టీవీకి చెందిన ఒక రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారని, ఈ ఇంటర్వ్యూలో మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. పల్స్ టీవీ ఉద్దేశపూర్వకంగా అతనితో ఈ వ్యాఖ్యలు చేయించిందని విచారణలో తేలిందని వెల్లడించారు. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేసి టీవీ ఛానల్ సీఈవో, జర్నలిస్టు రేవతితో పాటు పల్స్ ఛానల్ ప్రతినిధి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నట్లు అడిషనల్ సీపీ తెలిపరు.

# టీచర్లకు ఇక యాప్‌ల భారం ఉండదు: మంత్రి నారా లోకేశ్

స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యా శాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పో యారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూత పడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంలోనూ సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

# తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాది : రేవంత్

కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

# కేటీఆర్‌పై కోడ్ ఉల్లంఘన కేసు కొట్టివేత

హైదరాబాద్, మార్చి 12 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పై ముషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును బుధవారం హైకోర్టు కొట్టేసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాణసంచా కాల్చడంతోపాటు ప్రజలకు అసౌకర్యం కలిగించారంటూ అప్పటి ఎస్సై ఆర్ ప్రేమ్‌కుమార్ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసును కొట్టివేయాలని ముఠా గోపాల్, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది టీవీ రమణరావు వాదనలు వినిపిస్తూ.. ఇది రాజకీయ ప్రేరేపిత కేసని పేరొన్నారు. పోలీసులు నమోదు చేసిన అభియోగాలకు ఎలాంటి ఆధారాలు లేవని, సాక్షులంతా పోలీసులేనని, స్వతంత్ర సాక్షులు లేరని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలను పరిశీలిస్తే ముఠా గోపాల్, కేటీఆర్‌పై కేసును కొనసాగించేందుకు సరైన ఆధారాలు లేవని పేరొన్నారు. అభియోగాలను నిరూపించే ఆధారాలు లేనందున కేసును కొట్టేస్తున్నట్టు ప్రకటించారు.

# ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

**స్టేచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి**

**ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు**

**ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత**



తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉద్యమ నేత, ప్రజా నాయకుడు, గౌరవనీయులు అయిన కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అని కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మానవత్వంలేని ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని కవిత హితవు పలికారు. ఇటువంటి దుశ్చర్యను తెలంగాణ సమాజం గమనిస్తోందని, సమయం వచ్చినప్పుడు మీకు ఇంతకింత శాస్తి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా కవిత పంచుకున్నారు. స్టేచర్ ఉందని విర్రవీగితే మిమ్మల్ని స్ట్రెచర్ మీదికి చేర్చారు... మీరు ఇంకా మార్చుకోకపోతే మార్చురీకి పోతారు అంటూ రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే కేటీఆర్ కూడా స్పందించారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్... పిచ్చి కుక్క అంటూ ట్వీట్

**స్టేచర్ ఉందని విర్రవీగినవాళ్లనుస్ట్రెచర్ మీదకు పంపారన్న రేవంత్ రెడ్డి**

**ఇంకా ఇలాగే చేస్తే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు**

**ఈ పిచ్చి కుక్క అన్ని హద్దులు దాటేస్తోందంటూ కేటీఆర్ విమర్శలు**

మీకు మీరే స్టేచర్ ఉందనుకుంటే ఎట్లా? స్టేచర్ ఉందని విర్రవీగిన వాళ్లను స్ట్రెచర్ మీదకు పంపించారు, ఇలానే చేస్తే ఆ తర్వాత మార్చురీకి పోతారు అటూ సీఎం రేవంత్ రెడ్డి విపక్ష నేత కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ వ్యాఖ్యల వీడియోను పంచుకున్న కేటీఆర్... ఈ పిచ్చి కుక్క సభ్యతకు సంబంధించిన అన్ని హద్దులను దాటేసింది అంటూ ఘాటుగా స్పందించారు. "నేను అతడి కుటుంబ సభ్యులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే... వీలైనంత త్వరగా అతడిని పిచ్చాసుపత్రికి తీసుకెళ్లండి. ఎందుకంటే అతడి పిచ్చి బాగా ముదిరిపోయింది... చివరికి తన చుట్టూ ఉన్నవాళ్లను కూడా కరవడం ప్రారంభిస్తాడు" అంటూ ట్వీట్ చేశారు.

# ఫీజ్ పోరుబాట,యువత పోరు బాట నినాదాలతో హోరెత్తిన కలక్టరేట్

### వాడ వాడ ల జరిగిన వైఎస్సార్సీపీ ఆవిర్భావ వేడుకలు

### ఉత్తరాంధ్ర 6జిల్లాల్లో యువత పోరు బాట విజయవంతం అయిందని చెప్పిన మాజీ మంత్రి కురసాల కన్నబాబు

జనసముద్రం న్యూస్,మహారాణి పేట,విశాఖపట్నం,మార్చ్12,

కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి యువత వ్యతిరేక విధానాలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యువత పోరు బ్యాట,ఫీజ్ పోరు బాట కార్యక్రమం ఉత్తరాంధ్ర 6జిల్లాలలో విజయవంతం అయిందని మాజీ మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు,,విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో ఫీజ్ పోరు బాట ,యువత పోరు బాట కార్యక్రమాన్ని విజవంతంగా నిర్వహించారు,,స్థానిక జిల్లా పరిషత్ నుంచి కలెక్టర్ ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు,, ఈ ర్యాలీలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్ధిని విద్యార్థులు,యువకులు,,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,,,విద్యార్థులకు తక్షణమే ఫీజ్ బకాయిలను చెల్లించాలని వసతి దీవెన బకాయిలను తక్షణమే చెల్లించాలని యువతకు తక్షణమే ఉపాది కల్పించాలని డిమాండ్ చేశారు,,సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు,,వైఎస్సార్సీపీ నాయకులు గుడివాడ అమర్నాథ్, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, పెడడా రమణి కుమారి,మాజీ మంత్రి కురసాల కన్నబాబు,యువజన విద్యార్థి నాయకులు,కలెక్టరుకు వినతి పత్రం అందించారు, ఈ కార్యక్రమంలో గాజువాక



నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,మాజీ మంత్రి కురసల కన్నబాబు,వివిధ వార్డుల కార్పొరేటర్లు,కార్యకర్తలు, అభిమానులు ,విద్యార్థులు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,,ఇంకా ఈ కార్యక్రమంలో 41వ వార్డ్ కార్పోరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఆద్వర్యంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు,41వ వార్డ్ వైఎస్ఆర్సీపీ నాయకులు దాలిబానీ మదు,దక్షిణ నియోజకవర్గం మాజీ యస్సి సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, బిసి సెల్ మాజీ కార్యదర్శి మాడిమి మోహన్ ,మరియు ఆల్ టైమ్ జగనన్న వీరాభిమాని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సోషల్ మీడియా సభ్యుడు మహేంద్ర (మహి) పాల్గొన్నారు,,అనంతరం వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భ ముగా జగదంబ జంక్షన్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,,

# గంకల కవిత అప్పారావు యాదవ్ పిర్యాదు పై స్పందించిన అధికారులు

### 48వ వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కల స్వైర విహారంకు అడ్డుకట్ట

### పిర్యాదు పై స్పందించిన జీవీఎంసీ మేయర్, అధికారులకు అభినందనలు తెలిపిన గంకల

### ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్,పల్నాటి కాలనీ లో ప్రత్యేక డ్రైవ్

జనసముద్రం న్యూస్, కప్పరాడ,విశాఖపట్నం,మార్చ్12

48వ వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం ఎక్కువగా ఉందని,వీధి కుక్కల బెడద నుంచి వార్డు ప్రజలను రక్షించాలని జీవీఎంసీ మేయర్ గోలగాని హరి వెంకటకుమారికి 48 వ వార్డు కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవితా అప్పారావు యాదవ్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు చేసారు.48వ వార్డులో వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని ముఖ్యంగా 1086271,1086272, 1086273,1086276, 1086277, 1086281 సచివాలయం పరిధిలో చాలా చోట్ల కుక్క కాటుకు గురై ఎంతోమంది ఆసుపత్రి పాలయ్యారని,రాత్రి సమయంలో బయటకు వెళ్లాలన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కల్ని పట్టుకొవాలని పిర్యాదులో పేర్కొన్నారు.పిర్యాదుపై అధికారులు స్పందించి మంగళవారం,బుధవారం 48వ వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలను పట్టుకున్నారు.వారంలో ఒకరోజు అయినా పర్యటన చేసి కుక్కల స్వైర విహారంకు అడ్డుకట్ట వేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉందని వచ్చిన ఫిర్యాదు మేరకు జీవీఎంసీ మేయర్ కు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు అందించడం జరిగిందని ఫిర్యాదు పై అధికారులు స్పందించి మంగళవారం,బుధవారం పర్యటనలు చేసి వీధి కుక్కలను పట్టుకోవడం జరిగిందన్నారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలపై పర్యటన చేసి పరిష్కారం చూపిన జీవీఎంసీ మేయర్ కు,అధికారులకు వార్డు ప్రజల తరపున గంకల అభినందనలు తెలిపారు.వార్డు ప్రజలు సమస్యపై స్పందించి జీవీఎంసీ అధికారులు ద్రుష్టికి తీసుకువెళ్లి



సమస్య పరిష్కారం చూపించిన గంకల కవిత అప్పారావు యాదవ్ కు అభినందనలు తెలిపారు.

# ఈ రోజు మార్చి 12 వ తేదీ బుధవారం నాడు ఉదయం 9 గంటలకు జోన్ సోషల్ జోన్ చైర్ పర్సన్ వల్లి కృష్ణవేణి అధ్యక్షతన జరిగినది



జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి12

చింతలపూడి, ఎర్రంపల్లి,టి.నర్సాపురం మరియు ప్రగడవరం క్లబ్బుల జిల్లా గవర్నర్ వార్షిక అధికారిక పర్యటన కార్యక్రమాలు జరిగినవి. ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు అదనపు కార్యదర్శి విష్ణుకుమార్, జిల్లా కోశాధికారి రామారావు పాల్గొన్నారు. వీటిలో భాగంగా సేవా కార్యక్రమాల నిమిత్తం 4 క్లబ్బులకు జిల్లా గస్ట్ కో.ఆర్డినేటర్ చిల్లపల్లి రామ్మోహన్ రావు,విజయలక్ష్మి ఆర్థిక సహాయంతో ఒక్కొ క్లబ్బుకు 10,000 రూపాయలు చొప్పున 4 క్లబ్బులు కు సేవా కార్యక్రమాల నిమిత్తం అందజేయడం జరిగినది.25 మంది ఇంటి పనులు చేసుకుని జీవించే పేద వారికి చీరలు పంపిణీ చేయటం జరిగినది. జైషల్ కళాశాలలో అనస్తీషియ కోర్సు చదువుతున్న బేగం అనే విద్యార్థినికి 10,000/- రూపాయలు కాలేజీ ఫీజుల నిమిత్తం,ఆర్థిక సహాయం చేయుట జరిగినది.రాంబాబు అనే క్యాన్సర్ పేషెంట్ నకు వైద్య ఖర్చులు నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. చుండూరి అబ్బయ్య గారి ఆర్థిక సహాయంతో రాఘవాపురం గ్రామం నందు ఒక పేద




మహిళలకు కుట్టు మిషన్, గ్రామస్తులకు రెండు సిమెంట్ బెంచీలు, ఈ మధ్యనే రాఘావాపురం గ్రామంలో ఫైర్ ఆక్సిడెంట్ ద్వారా ఇల్లు కాలిపోయిన బ్రాహ్మణ కుటుంబానికి 25 వేల రూపాయలు, చింతలపూడి లయన్స్ క్లబ్ ద్వారా అందజేయటం జరిగినది.మొత్తంగా లక్ష రూపాయలు సేవా కార్యక్రమాల నిమిత్తం అందజేయుట జరిగినది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాస్టారి బృందంచే సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్నారులకు మొమెంటోలు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో ప్రగడవరం క్లబ్ అధ్యక్షురాలు విలాస కుమారి టీ నర్సాపురం అధ్యక్షులు బాలస్వామి ఎర్రంపల్లి అధ్యక్షురాలు మాధవి ట్రెజరర్ జయమ్మ ,చింతలపూడి క్లబ్ అధ్యక్షురాలు పీఎంజేఫ్ లయన్ చిల్లపల్లి విజయలక్ష్మి, కార్యదర్శి చింతనిప్పుల మాధవి, ట్రెజరర్ కృష్ణకుమారి, జంగా చెన్నకేశవరెడ్డి, నరసింహారావు, కోటిరెడ్డి, చిక్కాల సుధాకర్, అల్లంరాజు పవన్ కుమార్, చుండూరి జయలక్ష్మి కొనకళ్ళ కేశవరావు జల్లిపల్లి శివాజీ,సరోజా, ఎస్ఎసన్ గాంధీ పెద్దిన ప్రసాద్ ఇంకా 100 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపూడి లయన్స్ క్లబ్బులో పరిటాల విశ్వేశ్వరరావు ఈశ్వర్ , చుండూరి కిషోర్ కుమార్ గార్లను గవర్నర్ చేతుల మీదుగా చింతలపూడి క్లబ్ లో సభ్యత్వం ఇచ్చుట జరిగినది.

# ఈ క్రాప్ రైతులకు ఎంతో మేలు


### ఏ పంట కైనా భూమి సారాన్ని బట్టి ఎరువులు వాడాలి

### నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో,మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

బుక్కపట్నం,జన సముద్రం న్యూస్,మార్చి 12:

నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో,మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుక్కపట్నం మండలం, కొత్తచెరువు మండలంలో ఈ క్రాప్ నమోదు రభి సీజన్లో సూపర్ చెక్ కార్యక్రమం అమలపై రైతులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. బుక్కపట్నం మండలం సిద్ధ రామాపురం పూజారికేసప్ప, అనే రైతు గొట్టప్ప బావి ద్వారా వేరుశనగ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, అనంతరం మహిళ కౌలు రైతు షేక్ బి బి జాన్ వేరుశనగ పంటలను పరిశీలించిన, వెంకటేష్,కొత్తచెరువు మండలం కే లోచేర్ల పి సరోజిని,వరి పంటల పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు,ఆయా ప్రాంతాల రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటకు పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వల్ల భూగర్భ జిల్లాలో పొదుపు చేయడమే కాక ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చును రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, తక్కువ విద్యుత్తు,తక్కువ నీటితో వరికి



బదులుగా అపరాలు,మొక్కజొన్న, చిరుధాన్యాలు,కూరగాయల సాగుతూ మంచి దిగుబడులు పొందవచ్చు,ఏ పంట కైనా భూమి సారాను బట్టి ఎరువులు వాడాలి విచన్న రహితంగా ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు రైతులకు తెలపాలని అధికారులు నాదేశించారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి,ఏ పంట వేయాలి,ఏ రకం వేయాలి,ఏ పంట వేయకూడదు అనేది రైతులకు చెప్పాలి.వరితో పాటు అదే స్థాయిలో ఆదాయం వచ్చే మార్గాలను రైతులకు చూపించాలి.నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో,మెట్ట భూములలో రైతులు మునగ పంట వేయాలి రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చింతలపూడిలో ఘనంగా నిర్వహించడం జరిగింది

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి12.చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు మారుతీనగర్ లో గల వైఎస్సర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బొడ్డు వెంకేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ కొప్పుల నాగు,ఎంపీపీ రాంబాబు నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మిరియాల దిలీప్,నిమ్మగడ్డ దుర్గారావు,ఏలీయ ,వెంప కృష్ణ చల్లా బత్తుల శ్రీనివాస్ రావు కాంతారావు నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.


# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని పార్లమెంట్లో మాట్లాడిన బిజెపి ఎంపీ డీకే అరుణ వైఖరిని ఖండిస్తున్నాము.

### తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్



దామరచర్ల మండలం.మార్చి 12.(జనసముద్రం న్యూస్):

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వీరిని ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి పార్టీ వైఖరిలో భాగంగా మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పార్లమెంట్ లో మాట్లాడటాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ తీవ్రంగా ఖండించారు,మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు ద్వారా గిరిజన తెగలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టింది మళ్లీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాలకు చెందిన వాల్మీకి బోయల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం డీకే అరుణకి తెలియనిది కాదు,గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగ బద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పాయి,అందులో నాగరిక సమాజానికి దూరంగా ప్రత్యేకంగా జీవించాలి ప్రత్యేక భాష,ప్రత్యేక సంస్కృతి,సాంప్రదాయాలు ఇతర ప్రజలతో బిడియంగా సిగ్గుతో జీవిస్తుండటం ఆర్థిక వెనకబాటు ఈ లక్షణాలు ఏవి వాల్మీకి బోయలకు లేవని గిరిజన సంస్కృతిక అధ్యయన సంస్థ సెంట్రల్ యూనివర్సిటీ ఆంత్రోపాలజీ ద్వారా చేయించిన నివేదికను 2007లోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి నివేదిక సమర్పించిందని అయినా తిరిగి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా చెల్లప్ప కమిషన్ ద్వారా అధ్యయనం చేయించి అసెంబ్లీలో తీర్మానం చేయించారు,చెల్లప్ప కమిషన్ చెల్లని చిత్తు కాగితం అని ఆనాడే గిరిజన సంఘాలు అడ్డుకొని నిలదీశాయని అయినా వినకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వలనా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు బుద్ధి చెప్పారన్నారు,ఇప్పటికే ఉన్న గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనే డిమాండ్ గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి గిరిజన తెగల లక్షణాలు లేకున్నా తన రాజకీయ అవసరాల కోసం తెగల జాబితాలో కలపాలని అనేక కుట్రలు చేస్తోందని దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని అటువంటి కుట్రలో భాగంగానే తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు బిజెపి పార్టీ కుట్రపూరితంగానే వ్యవహరిస్తుందని దీనికి వ్యతిరేకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గిరిజన తెగల ప్రజలు,గిరిజన సంఘాలు,గిరిజన మేధావులు,ఉద్యోగులు,విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించాలని బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నదని అన్నారు.



# మద్దిరేవుల లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించిన..... ఈ వో పీ ఆర్డి ఉషారాణి

లక్కిరెడ్డిపల్లి : జన సముద్రం న్యూస్ మార్చి 12

లక్కిరెడ్డిపల్లె మండలం లోని మద్దిరేవుల, కాకులవరం, బూడిది గుంటపల్లి గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద కేంద్రాలను ఆయా పంచాయతీలలోని, పారిశుద్ధ్యం పనితీరును మండల విస్తరణధికారి ఉషారాణి ఈరోజు ఉదయం పరిశీలించారు. మండలంలోని అన్ని పంచాయతీ లలో కంటే మద్దిరేవుల ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో మద్దిరేవుల గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ప్రభుత్వ జిల్లా అధికారులు గుర్తించారని వర్మీ కంపోస్టు ఎరువు ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేపట్టాలని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వర్మికం పోస్టు తయారుచేసి రైతులకు అమ్మి వాటి ద్వారా వచ్చే డబ్బులను గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలో 100% ఇంటి పన్నులు ప్రజల నుండి వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి కి సూచించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ చొరవ తో చెత్త సంపద కేంద్రానికి విద్యుత్ మరియు నీటి సదుపాయం, కల్పించడం తో చెత్త సేకరణ కేంద్ర

## దశాబ్దాల ప్రజల కలగా మారిన... కంకిపాడు రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి:ఎమ్మెల్యే రాము.

**గుడివాడ-కంకిపాడు రహదారి సమస్య ప్రజల భావోద్వేగంగా మారింది...ఏపీ అసెంబ్లీలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముటి**

**అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారి వల్ల జరిగిన ప్రమాదాల ఛాయాచిత్రాలను...అసెంబ్లీలో ప్రదర్శించిన ఎమ్మెల్యే**

**దశాబ్దాల ప్రజల కలగా మారిన... కంకిపాడు రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి:ఎమ్మెల్యే రాము**

**ఎమ్మెల్యే ప్రశ్నలకు స్పందించిన.. ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్.**

**రూ.24 కోట్లతో కంకిపాడు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి:మంత్రి జనార్ధన్**

**పనులన్నీ మార్చ్,ఏప్రిల్ నెలాఖరు లోపు పూర్తవుతాయి:మంత్రి జనార్ధన్**

**గత ప్రభుత్వం చేసిన పాపాలు... ఆర్ అండ్ బి శాఖను వెంటాడుతున్నాయి:మంత్రి**

**అసెంబ్లీ సమావేశాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్...**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.12. ప్రజల తీరని ఆశలు, కష్టాలు భావోద్వేగాలుగా మారతాయి. గుడివాడ ప్రజలకు బస్టాండ్ మరియు కంకిపాడు రహదారి దశాబ్దాలుగా తీరని సమస్యలుగా మిగిలాయి. ముఖ్యంగా ప్రమాద భరిత స్థితిలో 30కి.మీ మేర ఉన్న కంకిపాడు రహదారిలో....గత నాలుగేళ్లలో 75 ప్రమాదాలు జరిగి, 15 మంది మరణించగా... సుమారు 60 మంది గాయపడడం, వికలాంగులు కావడం జరిగింది.ఈ రహదారి టిడిపి మాజీ ఎమ్మెల్యే హరిగోపాల్ ప్రాణం కూడా తీసుకుంది.దినదిన గడ్డంగా మారిన కంకిపాడు రహదారిపై అద్దె బస్సులు నడిపేందుకు...వెనక్కి తగ్గుతున్నారు.ఇక ఆర్టీసీ బస్సుల మరమ్మతుల గురించి చెప్పాల్సిన పనేలేదు. ఈ రహదారి ఆవశ్యకత నాతోపాటు పామర్రు, గన్నవరం, పెనమలూరు, కైకలూరు ఎమ్మెల్యేలకు బాగా తెలుసు.అధ్వాన్న స్థితిలో ఉన్న కంకిపాడు రహదారిలో... రిటైనింగ్ వాల్ కట్టి శాశ్వత పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్న.వైసిపి హయాంలో రహదారి అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు అయితే.. పనులు ప్రారంభించకుండా చోద్యం చూశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఆదేశాలతో పనులు ప్రారంభమయ్యాయి. కోటి 35 లక్షలతో గుంతల పూడ్చే పనులు కూడా జరుగుతున్నాయి. ఈ రోడ్డుపై మన ప్రాంతం నుంచే కాక... భీమవరం, నరసాపురం, అమలాపురం పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది నిత్యం రాకపోకలు సాగిస్తారు.రహదారికి ఇరువైపులా కాలువలు ఉండడంతో...రోడ్డు కుంగిపోయి సమస్య అంతకంతకు పెరుగుతుంది. ఎమ్మెల్యే రాము విజ్ఞప్తులపై స్పందించిన... ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్లిమంత్రి బీసీ జనార్ధన్ కామెంట్స్.....గుడివాడ కంకిపాడు రహదారి అభివృద్ధికి వివిధ ఫండ్స్ నుండి 24 కోట్లు మంజూరు అయ్యాయి.రోడ్డు అభివృద్ధి పనులను భాగాలుగా విభజించి మొదలుపెట్టాం.సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ రూ.16 కోట్లు..... రాష్ట్ర విపత్తు విపత్తుల నిధులు రూ.5కోట్లతో...జరుగుతున్న ఈ రెండు పనులను ఏప్రిల్ నెలాఖరు లోపు పూర్తి చేస్తాం. ఇవి కాకుండా ఎమర్జెన్సీ నిధుల కింద రూ.40 లక్షలతో పనులు మొదలెట్టం.రహదారి 15నుండి 20వ కిలోమీటర్ వరకు కోటి 60 లక్షలు...20 నుండి 25వ కిలోమీటర్ వరకు కోటి 15 లక్షలతో.జరుగుతున్న అభివృద్ధి పనులు మార్చి నెలాఖరు లోపు పూర్తి అవుతాయి. గత ప్రభుత్వం చేసిన పాపాలు ఆర్ అండ్ బి శాఖను వెంటాడుతున్నాయి.గత ఐదేళ్లలో ఎక్కడ ఒక లేయర్ రోడ్డు గాని కనీసం గుంతను పూడ్చిన పాపాన పోలేదు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రూ.1,080 కోట్లతో గుంతలు పూడ్చే పనులు రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి.

# పంతగాని కృషి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**కోడూరు చరిత్రలో దాదాపు ఒకేసారిపు 270 మందికి నియామక పత్రాలు అందజేసిన నిర్వాహకులు**



చిట్వేలి జనసముద్రం మార్చి 12 న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన ఉద్యోగమేలాకి భారీ స్థాయిలో నిరుద్యోగులు హాజరైనారు వారి వారి అర్హతలను బట్టి దాదాపు అమర్ రాజా , మోటరోలా లాంటి కంపెనీలు 200 మందికి నియామక పత్రాలు అందజేయడం కోడూరు చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచిపోతుంది ఉద్యోగ నియామకాలు పొందిన వారు తమ సొంత గ్రామాలలో ఉంటూనే ఉద్యోగ చేసే అవకాశం కల్పించడం గొప్ప విషయం రేణిగుంట దగ్గర వెలసిన ఈ కంపెనీలు వాహన సదుపాయం కోడూరుకి కల్పించడం శుభ సూచకం కార్యక్రమాన్ని మొదటి నుంచి ప్రజలకు మంచి చేయాలనే సంకల్పం పంతగాని నరసింహ ప్రసాద్ కుఉండడంతో ఆయన ముందుచూపుగా కార్యక్రమంలో అనేక ప్రైవేట్ కంపెనీలను పిలిపించి ప్రయత్నం చేయడంతో 270 మందికి ఉద్యోగ అవకాశాలు లభ్యమైనట్లు అయింది నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ యువ నేత లోకేష్ బాబు ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలి సంకల్పంతో ముందుకు వెళుతున్నామని ఇంత మందికి ఒకేసారి. నియామక పత్రాలు అందజేయడంతో తనకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి ఎన్నో మరిన్ని కార్యక్రమాలు కోడూరులో ప్రవేశపెట్టి కోడూరు పరిసర ప్రాంత వాసులకు కూడా ఉపాధి లభ్యమయ్యేటట్లు ప్రయత్నం చేస్తానని అందుకు ప్రతి ఒక్కరూ సహకారం అవసరమని ఖచ్చితంగా ఎలాంటి మేళాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు నియామక పత్రం అందుకున్న వారి మాటలలో కోడూరులో జాబ్ మేళా ఉందని వచ్చామని నిజంగా ఇది చాలా మంచి అవకాశం అని కోడూరు ప్రాంతంలో నివాసం ఉన్న మేము ఇక్కడ నుండి ఉద్యోగం చేసే అవకాశం లభించడం ఈ మేళా నిర్వహించిన పంతగాని నరసింహ ప్రసాద్ వారి సహచరులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త నరేష్ బాబు నార్జాల హేమరాజ్ పోతురాజు నవీన్ జ్ఞాన శేఖర్ రెడ్డి సూర్య ప్రకాష్ నాయుడు కస్తూరి దినేష్ నాయుడు శివ పాల్గొన్నారు

# కె.పి గూడెం గ్రామం రికార్డుల నుండి కళ్లకుంట గ్రామాన్ని తొలిగించాలి







జనసముద్రంన్యూస్, మార్చి 12, వెల్దుర్తి మండలం.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డి పురం గ్రామం గడిచిన 30 సంవత్సరాలుగా స్వతంత్ర పంచాయతీగా కొనసాగుతున్నది. అయినప్పటికీ గ్రామ ప్రజలకు సంబంధించిన అన్ని రకాల గుర్తింపు కార్డులలో ( ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, రెవిన్యూ పాసు పుస్తకాలు, జనన, మరణ,కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ) గ్రామానికి సంబంధం లేనటువంటి కండ్లకుంట గ్రామం పేరు పేర్కొనబడుతున్నది. స్వతంత్ర పంచాయతీ అయినప్పటికీ %ు/ా% కండ్లకుంటగా అన్ని రకాల గ్రామ వ్యవహారాలలో, ధ్రువీకరణ పత్రాలలో పొందుపరుస్తున్నారు. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకొని కండ్లకుంట గ్రామానికి సంబంధించిన వ్యక్తులు కొత్త పుల్లారెడ్డి పురం గ్రామ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటూ ఆధిపత్యం చెలాయిస్తున్నారు. గ్రామానికి అందవలసిన మౌలిక వసతులను అందకుండా అడ్డుపడి గ్రామ పురోగతికి ఆటంకాన్ని కలిగిస్తున్నారు. అలానే గ్రామానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడానికి పలుమార్లు ప్రయత్నాలు చేశారు. అలానే ఇటీవల నిర్మించిన రాష్ట్ర రహదారి 247 అంశంలో కూడా మండాది నుంచి కొత్త పుల్లారెడ్డి పురం వరకు నిర్మించాల్సిన రహదారిని కుట్రపూరితంగా కండ్లకుంట వరకే నిర్మించారు. తదుపరి గ్రామ ప్రజలందరూ తిరుగుబాటు చేసి పోరాడడంతో గ్రామం వరకు రహదారిని నిర్మించారు. అలానే మండాది వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు లో చివరి గ్రామమైన కొత్తపుల్లారెడ్డి పురం పేరు పెట్టకుండా కండ్లకుంట పేరు ను పెట్టి మా గ్రామం పై విద్వేషాన్ని చూపుతున్నారు. కొత్తపుల్లారెడ్డి పురం గ్రామం లో అత్యధికంగా గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. భారత రాజ్యాంగం వారికీ ఇచ్చిన హక్కులను కాలరాస్తూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారతం లో వారిని బానిసలుగా మార్చే కుట్రలకు గత పాలకులు పునాదులు వేశారు. కనుక మా గ్రామ ప్రజలందు దయవుంచి సాధ్యమైనంత త్వరగా ఈ అంశాన్ని సవరించి కులంకషంగా పరిశీలించి మా అన్ని రకాల రికార్డులు నుంచి కండ్లకుంట గ్రామం పేరుని తొలగించి భవిష్యత్తు లో ఇబ్బందులు తేలెత్తకుండా సమస్యకు పరిష్కారం చూపే విధంగా కొత్తపుల్లారెడ్డి పురం గ్రామానికి రెవిన్యూ గ్రామ హోదా కల్పించి మా ప్రజలకు స్వాతంత్ర ఫలాలను అందించాలని వెల్దుర్తి మండల తహసీల్దార్ ని విన్నవించికుంటున్నాం. సదరు ఈ విన్నపం కలెక్టర్ కి, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కి కూడా అందించడం జరిగిందని కె పి గూడెం గ్రామ స్థానిక నాయకులు, వెల్దుర్తి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కేతావత్ వెంకటేశ్వర్లు నాయక్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు, గ్రామ పెద్దలు చెప్పడం జరిగింది. ఈ అంశాన్ని సదరు మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లేలా ప్రయత్నం జరుగుతుంది.

## గుడిలో పూజలు నిర్వహించేందుకు నాకు రక్షణ కల్పించండి



పుట్టపర్తి,జన సముద్రం, మార్చి 12:- శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామ నివాసి అయిన హరిజన నరసింహులు అయిన నేను నా అవసరాల నిమిత్తం కూలి పనుల కోసం పుట్టపర్తి మండల కేంద్రంలోని ఎనుములపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాను. అయినప్పటికీ నేను బండ్లపల్లి గ్రామంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నా విద్యాభ్యాసమును కొనసాగించినాను.నాకు యుక్త వయసు రాగానే నా బతుకు తెరువు కొరకు ఎనుములపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాను ఈ నేపథ్యంలో ప్రతి ఏటా దాదాపుగా 30 సంవత్సరాల నుంచి బండ్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ప్రతి ఏటా నిర్వహించే కదరి పుణ్యం రోజున కొంతమంది దాతల సహాయ సహకారాలతో ( హోలి ) కదిరి పున్నమి పండుగను జరిపిస్తూ వస్తున్నాను.అయితే యధాతదంగా 2025 - 03 - 14,15 వ తేదీలలో నిర్వహించే ఈ పండుగను మా మేనమామ అయినటువంటి బైరాపురం ముసలప్ప కుమారుడు ఆదెప్ప ఈ సంవత్సరం స్వంత ఖర్చులతో నిర్వహిస్తుండగా ఈ సందర్భంలోనే అల్లుడు అయిన నరసింహులు అను నేను పండుగ పనులలో నిమిత్తం గుడి వద్దకు ఎలక్ట్రిషన్ను తీసుకువెళ్లగా అదే గ్రామానికి చెందినటువంటి పకీరమ్మ గారి గంగన్న,పక్కీరమ్మ గారి నరేష్, పక్కీరమ్మ గారి పెద్ద ఓబులప్పలు కలిసి నన్ను అడ్డగించి నీది ఏ ఊరు,నీవు ఈ గుడి వద్దకు రావడానికి నీకు ఏమి సంబంధం ఉంది అని,నువ్వు చిన్న కులం వాడివని దూషిస్తూ,తీవ్రమైన మానసికక్షోభకు గురి చేస్తు నానా దుర్భాషలాడి నువ్వు ఇక మీదట ఈ గుడి వద్దకు వస్తే నీ అంతు చూస్తాం,నిన్ను చంపుతాం అని బెదిరించారు. కావున వీరి నుండి నాకు ప్రాణహాని ఉందని అధికారులు నామీద దయవుంచి నాకు వీరి నుండి కాపాడవలసిందిగా అదేవిధంగా 14 మరియు 15 వ తేదీలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిలో యధాతధంగా పూజలు నిర్వహించేందుకు అనుమతి ఇప్పించి నాకు రక్షణ కల్పించే విధంగా తగు శాఖ అధికారులను ఆదేశించాలని తహసిల్దార్ కు హరిజన నరసింహులు బుధవారం కొత్తచెరువు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

## ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు,ఎస్టీలకు 75,000 రూపాయలు

**ఏప్రిల్ 2025లోగా ఇళ్ల**

**నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 12:

2016-17 నుండి 2023-24 వరకు మరియు పీఎం ఏ వై 2016-17 నుండి 2021-22 వరకు గృహ నిర్మాణ ఇండ్లు మంజూరైన వివిధ దశలలో లో ఉన్న లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు,బీసీలకు రూ.50వేలు ,ఎస్టీలకు 75,000 రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందనిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా నందు 71,969 ఇల్లు మంజూరు కాగా, అందులో 25,203 ఇల్లు పూర్తయినవి.మిగిలినవి 40,024 ఇల్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి.బిఎల్ స్టేజి నందు ఎస్సీ 1548,బీసీ 9009,ఎస్ టి 548 లబ్ధిదారులు ఉన్నారు.అలాగే ఎల్ ఎల్ %శీ% ఆర్ సి నందు ఎస్సీ 1155 మంది,%దీజ% 3486 మంది ఎస్ టి లు 377 మంది, మొత్తం 16123 లబ్ధిదారులకు అదనపు నిధులు మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగినది.ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు వార్డ్ అమ్యూనిటీ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేయడం జరుగుతుంది సంబంధిత అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ,వార్డు ఎమెనిటిస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థి మృతి పై సమగ్రమైన విచారణ చేయాలి

**విద్యార్థిని కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ డిమాండ్**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 12:-సోమందేపల్లి మండలం కేజీబీవీ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పూజిత ఉరేసుకొని మరణించడం జరిగింది. విద్యార్థిని మృతి పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయాలని అదేవిధంగా మగ్గం వృత్తి ద్వారా చేనేతగా వృత్తిని కొనసాగిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఉపాధ్యక్షుడు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కి అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

జనసముద్రంన్యూస్, మార్చి 12, నర్సరావుపేట.


పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈనెల 15వ తేదీన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి అర్జీల సమర్పణ కార్యక్రమం జరుగునుందని, ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాలు అర్జీలు పెట్టుకున్నటువంటి 24వ వార్డు ప్రశాంతినగర్ కి చెందిన పేదలందరూ సిపిఐ కార్యాలయానికి 15వ తేదీన ఉదయం 10 గంటలకు సిపిఐ కార్యాలయం వద్దకు రావలసిందిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలతో పాటు, నిరుపేదలకి పట్టణాలలో 2సెంట్లు స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామని వాగ్దానం చేయుచున్నది. అందులో భాగంగానే పేదలందరూ ఇళ్ల స్థలాలకు అప్లికేషన్లు సిపి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. వారందరూ ఈనెల 15వ తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అర్జీలు సమర్పణ కార్యక్రమం జరగలేదని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మనవి. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, శిరీష, గౌతమి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# హలో సైనికా...చలో పిఠాపురం

కదిరి,జన సముద్రం న్యూస్, మార్చి 12:-

బుధవారం కదిరి రోడ్లు భవనాలు అతిథి గృహం నందు జనసేన పార్టీ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో హాలో సైనిక... ఛలో పిఠాపురం పోస్టర్ ను విడుదల చేశారు.పిఠాపురం నియోజక వర్గంలోని చిత్రడా లో 14 వ తేదీన జరుగుతున్న జనసేనపార్టీ 12 వ ఆవిర్భావ సభకు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చలపతి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్,చక్కా రమణ,అంజిబాబు,రాజేంద్ర ప్రసాద్,ఐటీ వింగ్ రాజేంద్ర, అరవింద్,గణేష్ నాయక్,గంగరాజు,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగంపై
## మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన అవగాహన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 12, మాచర్ల.

ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన ,మరియు నిషేధం గురించి ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లతో మాచర్ల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ లో బుధవారం మీటింగ్ కండక్ట్ చేయుట జరిగింది. దీనిలో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కల్పించటం , షాప్ లలో అమ్మకుండా నిషేధించడం, ప్రజలను జూట్ బ్యాగ్స్ వాడే విధంగా చేయటం జరుగుతుంది. గురువారం నుండి మున్సిపల్ సిబ్బంది తో కలిసి పట్టణంలోని షాపుల పై రైడ్స్ చేయుట జరుగును. ప్రజలు సహకరించవలసినదిగా కమీషనర్ కోరటమైనది.

## మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా
## బీసీ యువతకి అవకాశం ఇవ్వాలని బీసీ నాయకుల ఆకాంక్ష..

దామరచర్ల మండలం.మార్చి 12.(జనసముద్రం న్యూస్):



తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిందని బీసీలకు తగిన రీతిలో అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ప్రజా బలంతో సామాజిక బడుగు బలహీన వర్గాల ముకుమ్మడి పోరాటాలతో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలలో ఉన్నటువంటి విద్యావంతులైన నాయకులను గుర్తించి వారికి తగిన పదవులను కట్టబెట్టి బీసీలపై వారికి ఉన్న సమతుల్యతను చూపాలని బీసీ సామాజిక వర్గాల నాయకులు ప్రజా ప్రతినిధులు యువత ఆకాంక్షిస్తున్నారు,అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న తరుణంలో మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కమిటీ రద్దు అయి 14 నెలలు గడుస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు తదితర కారణాల వలన ఇప్పటికీ మార్కెట్ కమిటీ ఏర్పడలేదు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండల కేంద్రానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల నుంచి పోరాటమే ఆయుధంగా విద్యార్థి దశ నుంచి పోరాటాలు చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై విద్యార్థులను మరియు సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ అక్రమ కేసులను సైతం తనపై పెట్టిన కూడా వాటన్నింటినీ ఎదుర్కొంటూ ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు అన్యాయాలను నిలదీస్తూ పేదలకు తన వంతుగా దిశా నిర్దేశం చేస్తూ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సైతం ప్రజలకు వివరిస్తూ యువతకి ఆదర్శంగా నిలుస్తూ మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రేసులో ఉన్నటువంటి సామాన్య వ్యక్తి శెట్టిపల్లి పరమేష్ కి డైరెక్టర్ గా అవకాశం ఇవ్వాలని బీసీ సామాజిక వర్గం బలంగా ఆకాంక్షిస్తున్నారు.





## వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో హెూరెత్తిన యువత పోరు

జనసముద్రం న్యూస్ మార్చి 12 ( పామిడి) కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి,విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మరియు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగులు%ఒ%యువకుల పక్షాన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తూ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులతో కలిసి పామిడి మండలం నుంచి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి,పామిడి టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం రోజున అనంతపురము జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత మహానేత డా వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుంచి ర్యాలీ కార్యక్రమం ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్యా నగర్ మీదుగా కలెక్టరేట్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పామిడి శివ యాదవ్,సూరి, గౌస్, ఓబులేసు, రజక్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హాజరుయ్యారు.



## తెలుగుదేశం పార్టీ దర్శి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో
## మండల అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు సారథ్యంలో
## మోడీ ఆంజనేయులు సహకారంతో

దొనకొండ మార్చి 12 జన సముద్రం : మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ హై స్కూల్ లో మరియు కేజీబీవి స్కూల్లో ఫ్యాట్ జామెంట్రీ బాక్స్ పెన్నులు పెన్సిల్లు స్కెల్లు మరియు హైస్కూల్లో జామెంట్రీ బాక్స్ పెన్నులు అందజేస్తూ పిల్లలకు పలు సూచనలు మీరు బాగా చదివి ఎగ్జామ్ బాగా రాసి మంచి ర్యాంక్ తెచ్చుకొని మీ తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టి మీరు ఉన్న స్థాయికి ఎదగాలని పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ తెలుగుదేశం పార్టీ పలు నాయకులు. కొమ్మ తోటి సుబ్బయ్య. తోహిద్. రామారావు. చెంచయ్య. అనంతరాములు. సద్దాం. ప్రకాష్. నక్క నారాయణ. బత్తుల శ్రీను. బాలయ్య. తెలుగుదేశం నాయకులుమోడీ ఆంజనేయులు టీమ్ దొనకొండ తదితరులు పాల్గొన్నారు

# జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్లకు భారీ నిధులు కేటాయింపు: జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

### తాగు, సాగు నీటికి భారీ నిధులు
### జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 600 కోట్లు కేటాయింపు
### వరికపూడిశెలకు రూ. 15 కోట్లు.
### 100 పడకలుగా మాచర్ల ప్రభుత్వాసుపత్రి.



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 12.

కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్ల నియోజకవర్గం ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి రూ. 600 కోట్లు కేటాయించడం హర్షణీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 సాధారణ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, మారుమూలన ఉన్న తండాలకు ఇంటింటికీ రక్షిత తాగునీరు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు ఆయన చేసుకున్నారు. సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారు. మాచర్ల నియోజకవర్గం చరిత్రను తిరగరాశారు. జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని, అందుకు కృతజ్ఞతగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు నేడు పడుతున్నాయని జూలకంటి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలల్లోనే తాను ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చిందని స్పష్టం చేశారు. ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించే దిశగా నేడు అడుగులు పడుతున్నా యంటే.., దాని వెనుక నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి అధిక ప్రాధాన్యత ఇస్తూ భారీ నిధులు కేటాయింపులు జరిపిన ప్రధాని నరేంద్ర మోడీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా మొత్తం జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్లు కేటాయింపులు జరిగితే.., అందులో 50% నిధులు అనగా రూ. 600 కోట్లను మొదటి ఫేజ్ లోనే ఒక్క మాచర్ల నియోజకవర్గానికి కేటాయించడం పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి మాచర్ల ప్రజలు రుణపడి ఉంటారని వివరించారు.వరికపూడిశెల నిర్మాణానికి తొలి అడుగులు..! పల్నాటి ప్రజల దశాబ్దాల నాటి కల వరికపూడిశెల నిర్మాణానికి తొలి అడుగు పడిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. అటవీశాఖ నష్టపోతున్న వృక్ష సంపదను తిరిగి పునరుద్ధరించ డానికి ఆ శాఖకు చెల్లించవలసిన నగదు రూ.15 కోట్లును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు మొదట ఫేజ్ నిర్మాణ వ్యయం రూ.500 కోట్లు కాగా, ఏపీ బడ్జెట్ – 2025 నందు ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల నిర్మాణాల ప్రాధాన్యత క్రమంలో వరికపూడిశెలకు మొదటి స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన ఐదు సంవత్సరాల విధ్వంస పాలనను ప్రజలు చూశారు. శంకుస్థాపనలతో సరిపెట్టిన జగన్ రెడ్డి.., రుషికొండ ప్యాలెస్ కు పెట్టిన ఖర్చు వరికపూడిశెలకు కేటాయిస్తే ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తవుతుందని విమర్శించారు. మొదటి ఫేజ్ పూర్తయితే, నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలం మొత్తానికి తాగు, సాగునీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభమైన ఏడాదిలోనే వరికపూడిశెల ప్రాజెక్టు మొదటి ఫేజ్ పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికల్లో తాను ఇచ్చిన ఎన్నికల హామీని త్వరితగతిన నెరవేర్చే దిశగా వరికపూడిశెల ప్రాజెక్ట్ కు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. 100 పడకలతో మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి! అత్యవసర వైద్య సేవలకు ఆమడ దూరంలో ఉన్న ఎగువ పల్నాడు నియోజకవర్గం మాచర్ల అని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. ఇక్కడి ప్రజల చిరకాల కోరిక మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్లు ఎప్పటినుంచో ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర బడ్జెట్ – 2025 లో ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అయన హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు దార్శనికతతో నేడు మాచర్ల ప్రభుత్వాసుపత్రికి మహర్దశ పట్టనున్నదని స్పష్టం చేశారు. ఇకమీదట మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నియోజకవర్గ ప్రజలకు న్యూరాలజీ, కార్డియాలజీ స్పెషాలిటీలతో కూడిన వైద్యం అందనున్నదని ఆయన వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఈ నిర్ణయంతో అత్యవసర సేవల కోసం ఇక మీదట వందల కిలోమీటర్లు దూరం వెళ్లాల్సిన దుస్థితి నుంచి విముక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వా సుపత్రి 100 పడకలుగా అప్ గ్రేడ్ అవుతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు తాను ఇచ్చిన ఎన్నికల హామీ నెరవేరనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జల్ జీవన్ మిషన్ ద్వారా మాచర్లకు రూ.600 కోట్లు మంజూరు . మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.



జనసముద్రం న్యూస్ మాచర్ల మార్చి 12. సాధారణ ఎన్నికలలో భాగంగా నియోజకవర్గ ప్రజలకు ఇంటింటికి రక్షిత తాగునీరు అందిస్తామని గతంలో కూటమి ప్రభుత్వం 2004 ఎన్నికలలో హామీ మేరకు నేడు నిధులు కేటాయింపు జరిగింది అని తెలిపారు. పల్నాడు జిల్లాకు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరైన మొత్తం నిధులు రూ 1200 కోట్లు. ఇందులో 50% నిధులు నియోజకవర్గానికి మొదటి విడత కింద కేటాయింపులు! పల్నాటి ప్రజల ఇబ్బందులను గుర్తించి త్రాగునీరుకు భారీగా నిధులు కేటాయించినందుకు ప్రధానమంత్రి కి ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , పార్లమెంట్ సభ్యులు అయిన శ్రీకృష్ణదేవ రాయలు కి నియోజకవర్గ ప్రజలు తరపున మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది..



## నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 12

చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడెం గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా అన్నపనేనివారిగూడెం గ్రామము కు చెందిన రాచప్రోలు జానకి మరియు బోగోలు గ్రామమునకు చెందిన పాలగాని రాజేశ్వరి అను ఇద్దరు మహిళ వద్ద నుండి (10) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , వారిరువురి పై నాటు సారాయి కేసు నమోదు చేయడమైనది!అలాగే పాత నాటు సారాయి కేసులో పరారీ లో ఉన్న నిందుతురాలైన నక్కా వెంకమ్మ ను ఈ రోజు అరెస్టు చేసి చింతలపూడి మేజిస్ట్రేట్ వారి యాదుట హాజరు పరచడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ మార్చి 12( పామిడి )

పామిడి మండల పరిధి లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు పదవతరగతి చదువుతున్న విద్యార్థులు ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఈఓ సంతోష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అవకాశం, ఆత్మవిశ్వాసం అనే రెండు రెక్కలను ఉపయోగించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం విద్యార్థులు శ్రమించాల్సి ఉంటుందని తెలిపారు.మొబైల్ జీవితంలో భాగమైందని, కానీ మంచి పనుల కోసం, పరిమితిమేర దానిని వినియోగించుకుంటే జీవితం బాగుంటుందని సూచించారు. విద్యార్థులు,యువత భావిభారత నిర్మాతలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి జీవితానికి బాటలు వేసుకోవాలని చెప్పారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు మంజూరు

జనసముద్రం న్యూస్ మార్చి 12: డిండి :–వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని నల్లగొండ జిల్లా డిండి మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతిని వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఎమ్మెల్యే పంచాయతీ అధికారులతో చర్చించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులతో కొత్త మోటార్లను కొనుగోలు చేసి వేసవిలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు నిత్యం తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి,నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడిగిన వెంటనే ఇంతటి సహాయాన్ని అందించినందుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## చిగురుమామిడి కళాకారుల గ్రామ కమిటీ ఎన్నిక
## సంస్కృతికి ప్రతిరూపాలు కళాకారులు: రాజ్ కుమార్

జనసముద్రం న్యూస్ మార్చి 12: తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములుతో కలిసి చిగురుమామిడిలో నూతన కళాకారుల గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షునిగా నిలిగొండ కిషన్, అధ్యక్షులుగా చొప్పదండి సుధాకర్, ఉపాధ్యక్షులుగా పెనుకుల తిరుపతి, మల్లం బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లం శ్రీనివాస్, కోశాధికారిగా పోలోజు రమేష్, సహాయ కార్యదర్శులుగా పోలోజు కుమారస్వామి, నిలిగొండ సదానందం, వంగ సదానందం, సంయుక్త కార్యదర్శులుగా అనుమోజు బాలకృష్ణమాచారి, చొప్పదండి ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా నిలిగొండ వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా మల్లం నరసయ్య, పెనుకుల రాజయ్య, కుతాడి కొమరయ్య, పొగాకుల రమేష్, చెరుకు రమేష్, నిలిగొండ శివలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల సంస్థ నుండి 10 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను జానపద గాథలను కళ్ళకు కట్టినట్టుగా వేషధారణతోని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మనగడకు కారణభూతులైన కళాకారులకు కళాంజలిలు తెలుపుకుంటూ..నూతనంగా ఎన్నికైన చిగురుమామిడి గ్రామ కళాకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# రిలే నిరాహార దీక్షలు.మాదిగల ఉపకులాల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

### ఎం ఎస్ పి. సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ



జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 12:
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి రెవెన్యూ ఆఫీసు ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నవి ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరేపల్లి పవన్ మాదిగ ప్రారంభించి మాట్లాడుతూ.ఆగస్టు 4న నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణను స్వాగతించి వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు కు ప్రత్యేక ఆర్డినెరసి చట్టాన్ని తెచ్చి మాదిగలకు మరియు ఉప కులాలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి. మాలల ఒత్తిడికి తలోగ్గి అత్యంత ప్రాధాన్యం కలిగిన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 తో పాటు అనేక ఉద్యోగాలలో మాలలకు దోచి పెట్టే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుంది. తన ఇచ్చిన మాటను నిలుపుకోవాలని. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో గాంధేయ మార్గంలో మాదిగ విద్యార్థులు నిరాహార దీక్షలు. చేస్తుంటే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి నియంత పాలన కొనసాగిస్తున్నాడు రాబోవు స్థానికల సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు మరియు ఉప కులాలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లోనే శాస్త్రీయంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చట్టం చేసి ప్రకటించిన ఉద్యోగ నియమా కాలను భర్తీ చేయాలని అన్నారు.ఈ దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపిన ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు.ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు. కొయ్యడ మల్లేష్ మాదిగ సంఘీభావం ప్రకటించారు.దీక్షలో పాల్గొన్నవారు రాజారపు బిక్షపతి.మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు.నమిండ్ల సూర్యం మాదిగ జిల్లా నాయకులు సందెల యాదగిరి మాదిగ ఎం ఎస్ పి మండల కన్వీనర్ తాళ్ల సంపత్ మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు వెల్తూరి మహేష్ మాదిగ నదునూరి గోపి మాదిగ నమిండ్ల ప్రసాద్ మాదిగ మేకల మహేందర్ మాదిగ రామంచ సంపత్ మాదిగ వంశీ మాదిగ. పాల్గొన్నారు



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జన్మదినం వేడుకలు

జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : అశ్వారావుపేట పట్టణంలోని అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురి శెట్టి నాగబాబు నాయుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, గౌరవ అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కట్టా శ్రీను, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, తాడేపల్లి రవి, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, మద్దాల నాగేశ్వరరావు, ఉపేంద్ర, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, మట్లకుంట కామేష్, మాసాబత్తుల శ్రీను, కొల్లు రమేష్ నాయుడు, రమణ సత్యనారాయణ, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి

### ఎండిన పంటపోలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి రైతులను,కౌలు రైతులను ఆదుకోవాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.12)
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపి రైతాంగానికి సాగునీరు,పశువులకు మేకల తాగునీరు అందించాలని,ఎండిన వరి పంట పొలాలకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి రైతులను,కౌలు రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుదవారం రోజున సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఎండిపోయిన మదీనా చెరువును,వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలన చేసినారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపితే ఎండిపోయిన బోర్లలో నీళ్లు వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందని, ఆవులు,గేదెలు,మేకలు,గొర్రెలు తాగడానికి నీరు కూడా దొరుకుతుందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ఆచెరువును నింపాలని,ఆవులకు మేకలకు నీళ్లు తాగడానికి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.చాలామంది రైతులు అప్పులు తెచ్చి సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండిపోతున్నాయి దీనితో అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికీ కొందరికి రుణమాఫీగాక,రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి,కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పించడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖా కార్యదర్శి మోటే ఎల్లయ్య,సభ్యులు తోటకూరి గణేష్,తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య,ఎర్రబోయిన మల్లయ్య, ఎర్రబోయిన ఐలయ్య,వడ్లకొండ బాలరాజు,ఎర్రబోయిన నర్సింహ,బండి నర్సింహ,మూడుగుల అంజయ్య,నాయిని బాలయ్య,దుర్గం సురేష్,దుర్గం శ్రీశైలం,ఎర్రబోయిన కిష్టయ్య,ఎర్రబోయిన మల్లయ్య,బుచ్చాల రాజు,గోమారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పట్టణంలో మంచి నీటి సమస్య లేదు

### ఇది కేవలం ప్రతిపక్షాల ఆరోపణలు మాత్రమే ఇందులో ఎలాంటి నిజం లేదు

### -టీపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.12)
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం 30వ వార్డు పగడి నగర్ లో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ప్రజలతో కలవడం జరిగింది.వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.రంజాన్ మాసం సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం పట్టణంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.మంచినీటి ఇబ్బంది లేదని ఈ సందర్భంగా వార్డు ప్రజలు తెలిపారు.ఇది కేవలం ప్రతిపక్షాల ఆరోపణలు మాత్రమేనని ఇందులో ఎలాంటి నిజం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పడినగర్ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ లయిక్ అహ్మద్,వార్డు పెద్దలు ఎండి.బాబా,ఎండి.జబ్బార్,ఎండి ఇక్బాల్,సల్మాన్ ఖాన్,మున్సిపల్ అధికారులు,వాటర్ లైన్ మైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడో రోజు రిలే నిరాహార దీక్షలు



జనసముద్రం న్యూస్ మార్చి 12 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్:ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయేంతవరకు ప్రభుత్వం నియామక ఫలితాలను విడుదల చేయాలని హుజూర్నగర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ గ్రూప్ 2 గ్రూప్ 3 అన్ని రకాల పోటీ పరీక్షలు ఫలితాలు వర్గీకరణ అమలు అయ్యేంతవరకు నిలుపుదల చేయాలని రాష్ట్ర స్థాయి రిలే నిరాహార దీక్షలు కార్యాచరణ పిలుపు ఇవ్వడంతో ఈరోజు ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడో రోజు రిలే నిహార దీక్ష నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు అంబేద్కర్ సంఘము అధ్యక్షులు మీసాల శరత్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వర్లు రెడ పొంగు వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుండెపొంగు బాబు ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు కోశాధికారి సోమపంగు రవీంద్ర పల్లె క్రాంతి రెడ రెడపొంగురాజేష్ మేరీ గగురవయ్య మెరిగ సాయి తదితరులు రిలే నిరాహార దీక్ష కొనసాగించినారు




## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి కరుణాకర్

జన సముద్రం న్యూస్ : మార్చి12 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా వచ్చిన కరుణాకర్ నేడు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.

# వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలి

### నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బీకూరపాటి సునీల్ మాదిగ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మార్చ్ 12, ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ డిమాండ్ చేశారు.మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడారు.వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు.ఈ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు.వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాజీ జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీగా వర్గీకరించడం జరిగిందని అన్నారు.ఇందులో కొన్ని లోపాలున్నాయని,సవరించాలని కోరగా మార్చి 10 వరకు గడువు ఇచ్చినట్టు చెప్పారు.లోపాల సవరణ పూర్తి కాకుండానే ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసిందని పేర్కొన్నారు.దీంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు టిఆర్ఎస్ నాయకులు చూంచు విజయ్, సిపిఐ నాయకులు శిలువేరు శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కనకపూడి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికారి ప్రతినిధి దోర్నాల ఆంజనేయులు మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కనకపూడి పవన్ మాదిగ,తెల్లూరి రాజారత్నం మాదిగ,వెంకన్న మాదిగ,ఎం ఈ ఎఫ్ పార్శపు ఏనూక మాదిగ,ఇరుగు పుల్లయ్య రావు మాదిగ,గుమ్మడి రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## యాదాద్రి భువనగిరి డిసిపి అక్షాంష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.12)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-రాచకొండ కమిషనరేట్ యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా పదవి బాధ్యతలను చేపట్టిన అక్షాంష్ యాదవ్ (ఐపీఎస్) ను గురువారం రోజున వారి జిల్లా కార్యాలయంలో తెలంగాణా జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా పసియోద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు శేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మసిస్ట్ లు ముఖ్య పాత్ర పోషిస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### డాక్టర్ జి మురళీధర్ కొనియాడారు.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 12మహబూబాబాద్ జిల్లాలోఎనిమీయ ముక్తి భారత్ లో భాగంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డు నందు గల ఐఎంఏ సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న ఫార్మసిస్టులందరికీ , మందుల పంపిణీ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ, మందులు ఎక్స్పైరీ కాకుండా చూసుకోవాలని, మందుల ఇండెంట్, మూడు నెలల ముందుగానే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ కి లెటర్ పెట్టాలని, మందుల దోసుల వివరాలను, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనీమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయాలని, ఆరు నెలల నుండి 59 నెలల పిల్లలకు ఐఎఫ్ఎ సిరప్, ఐదు సంవత్సరాల నుండి 9 సంవత్సరాల పిల్లలకు ఐ ఎఫ్ ఏ పింక్ కలర్ టాబ్లెట్లని, అదేవిధంగా 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఐ ఎఫ్ ఏ నీలం రంగు టాబ్లెట్స్ ని ఏడాది పొడవునా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, శిక్షకులు ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఫార్మసిస్ట్ రామారావు సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, , డి.ఈ.ఓ అరుణ్, జిల్లాలోని ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి మాట్లాడండి

- తప్పకుండా మాట్లాడుతాను.. హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మురళీ నాయక్
- ఎమ్మెల్యే మురళీ నాయక్ కు వినతిపత్రం అందజేత
- శంతన్ రామరాజు మలిదశ తెలంగాణ ఉద్యమనేత



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 12

మహాబూబాబాద్‌జిల్లాఎమ్మెల్యేక్యాంపుకార్యాలయం,ప్రారంభయ్యే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకిచ్చిన హామీలపై మాట్లాడతానని మానుకోట ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ అన్నాడు. బుధవారంనాడు పొద్దున ఎమ్మెల్యేను కలిసిన మలిదశ తెలంగాణ ఉద్యమనేత శంతన్ రామరాజు వినతిపత్రం అందజేశాడు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉద్యమకారులు ఆందోళన చెందొద్దని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని అన్నాడు.
ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులూమేధావులబలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్టంలో ఉద్యమకారులను గుర్తించింది కాంగ్రెస్‌పార్టీయేఅనేవిషయంమరువొద్దన్నాడు.
ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యతను రేవంత్ సర్కార్ ఎప్పుడో తీసుకుందని అన్నాడు. ఈ విషయంలో ఉద్యమకారులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నాడు. ఆరు గ్యారెంటీల్లో చాలావరకు అమలుచేసిన ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కూడా తప్పకుండా నిలుపుకుంటుందని అన్నాడు. తమకిచ్చిన హామీలకై ఆందోళన వ్యక్తంచేస్తున్న ఉద్యమకారులు గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరిగిన అవమానాలు ఛీత్కరింపులు గుర్తు చేసుకోవాలన్నాడు. ఉద్యమకారుల ఈపులు ఇమానం మోతమోగించినోళ్లు పదవులు అనుభవిస్తుంటే మనం కోర్టుల చుట్టూ తిరిగిన దుర్భర రోజులు యాదికిలేవా అని ప్రశ్నించాడు. ప్రస్తుత ఎమ్మెల్సీ సీట్లలో సైతం ఉద్యమకారులకే పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని సంతోషం వ్యక్తంచేశాడు. ఏదేమైనాతెలంగాణఇచ్చినకాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజా సమస్యలపై యుద్ధం చేస్తూ అన్ని వర్గాల ప్రజలకోసం అహర్నిశలూ కృషిచేస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు న్యాయంజరుగుతుందన్నాడు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైంది.. హర్షనీయం

- ఒక్కటే రోజున 11 వేల కోట్ల రూపాయల విడుదల చేయడం అభినందనీయం..
- మెదక్ నియోజకవర్గ MLA Dr. మైనంపల్లి రోహిత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు
- 200 కోట్లతో 25 ఎకరాలలో రామాయంపేటలో నిర్మాణం



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
మార్చ్ 11 మెదక్ జిల్లా

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తెలంగాణ మానవ వనరులు ప్రపంచంతో పోటీపడేలా కావలసిన నిధులు కేటాయించి విద్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడుతున్నందున ఒకటే రోజున 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఒక్కో క్యాంపస్ నిర్మాణానికి రూ.200 కోట్లు చొప్పున మొత్తం 11 వేల కోట్ల రూపాయలు కేటాయించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ముక్యంగా మెదక్ MLA ప్రత్యేక చొరవతో 119 నియోజకవర్గ లలో మెదక్ నియోజకవర్గంను ముందుచి నిధులు తేవడం హర్షించదగ్గ విషయం మెదక్ నియోజకవర్గం ఆదర్శంగా ఉంచాలని నిధుల వరద పరిస్తూ మరియు మెదక్ ను విద్యా హాబ్ గా తీర్చిదిదాలానే లక్ష్యం తో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీతోపాటు, నవోదయ స్కూల్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కళాశాలను మెదక్ నియోజకవర్గం లో నెలకొల్పడం ఇవి కేవలం ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలలోనేమంజూరిచేఇంచినమెదక్MLAయాంగ్ అండ్ డైనమిక్ Dr.మైనంపల్లి రోహిత్ కిప్రత్యేక కృతజ్ఞతలు.
ఈ కార్యక్రమం లో హలవత్ మోహన్ నాయక్, శంభుని రాజ్‌కుమార్,సింగమొల్లఉదయ్‌కుమార్ పాల్గొన్నారు

# రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండించిన వైయస్ఆర్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.12)

ఘట్కేసర్:-గత నెలలో దాడికి గురైన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ని కలిసి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.హిందూ మతం పట్ల,ధార్మిక విషయాల్లో విశేషమైనఅవగాహన కలిగి ఉండి సనాతన ధర్మం కొరకు పాటుపడుతున్న ఆయన పై దాడి పట్ల విచారం వ్యక్తం చేసిహిందూసమాజం మొత్తంగా రంగరాజన్ కి మద్దతుగా నిలవడంఆయన గొప్ప తనానికి నిదర్శనం కొనియాడారు. తదనంతరం ఆయనతో పలు ధార్మిక అంశాలను గూర్చి చర్చించిన సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకుడు కిషోర్ పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి మార్చ్ 13





బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు జన్మదిన సందర్భంగా వారి మిత్రులు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది హెల్త్ క్యాంతోపాటు మున్సిపల్ ఎంప్లాయిస్ కి బహుమతులు బహుకరించడం జరిగింది
ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, మేకల మైఖేల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పీ నాగిరెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మహిళా నాయకురాలు బండి సుధా, స్వరూప గౌడ్, రమాదేవి, దేవ సహాయం రవి, గిరి నాయుడు, కొమ్ము బాబురావు, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు


# మంచినీటి బోరు చుట్టూతా ఉన్న డ్రైనేజీ వాటర్ ను తొలగించాలి
## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్ర రెడ్డి డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.12)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం జమీలాపేట బంధం దగ్గర మంచినీటి బోరు చుట్టూతా ఉన్న డ్రైనేజీ వాటర్ తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున సిపిఎం పోరుబాటలో భాగంగా జమీలాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళిక లేకుండా రాయరావుపేట డ్రైనేజీ వాటర్ ను జమీలాపేట బంధం దగ్గర వదలడంతో రోడ్డు అడ్డం ఉండడంతో మంచినీటి బోరు చుట్టూ డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండడంతో మంచినీళ్లు కలుషితమై,ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు.బంధం నుండి రాయరావుపేట పోయే మార్గంలో గుంతల మయం కావడంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.దీనికి తాజా ఉదాహరణ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ కార్ టైర్ కు స్టీల్ రాడ్ గుచ్చడంతో టైరు పనికిరాకుండా పోయిందని అన్నారు.ద్విచక్ర వాహనదారులు గుంతల్లోపడి గాయాల పాలవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి,నాయకులు బగ్యారి సంజీవ,బార్ల సుధాకర్ రెడ్డి,రాజ్యలక్ష్మి,నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లలో భోజన దారుణం :విద్యార్థుల ఆకలితో మగ్గింపు!






- మెనూ పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి.
- తక్షణమే చర్యలు తీసుకోకపోతే భారీ ఆందోళన.
- పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 12

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లలో విద్యార్థులకు అందించాల్సిన భోజనం నాణ్యత లేకపోవడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వండిన నీళ్ల చారునే మూడు పూటలూ వేడి చేసి పెట్టడం, నాలుగు రోజుల క్రితం తెచ్చిన కూరగాయలను వండి పెట్టడం వంటి దారుణాలు కొనసాగుతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను మంచి భవిష్యత్తు కోసం హాస్టళ్లకు పంపితే, వార్డెన్లు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు.

**విద్యార్థులు ఆకలితో, వార్డెన్లు లాభాలతో!**

హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందక విద్యార్థులు ఆకలితో మగ్గిపోతుంటే, వార్డెన్లు మాత్రం తమ లాభాల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యత లేని సరుకులను తెప్పించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. పెసరపప్పు పెట్టాల్సిన చోట వేరే తక్కువ నాణ్యత కలిగిన దాల్ వాడటం, మెనూ ప్రకారం కూరలు పెట్టకుండా అల్పాహారం ఇచ్చినట్లు నటించడం జరుగుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆహారం మిగిలితే తిరిగి అమ్మే ఆటలూ..!**

హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం అందకపోవడమే కాకుండా, మిగిలిన అన్నాన్ని రాత్రి వేళల్లో బయటికి తీసుకెళ్లి అమ్మేస్తున్నారని సమాచారం. ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన సరుకులను హాస్టళ్ల నిర్వాహకులు మార్కెట్‌లో అమ్ముకుంటూ, విద్యార్థులకు మిగిలిన తక్కువ నాణ్యత గల పదార్థాలను వండించి పెడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**వార్డెన్ల రాజ్యమేలుడు %-% విద్యార్థుల కష్టాలు.! -**

పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్. హాస్టళ్లలో వార్డెన్లు తమ ఇష్టానుసారం నడుస్తూ, ఎవరిప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. తిండి ఏది వచ్చినా తినాలి, లేదంటే పిండిపాదే పరిస్థితిని సృష్టిస్తున్నారు. విద్యార్థుల ఫిర్యాదులను పట్టించుకోకుండా, "ఇష్టమైతే తినండి, లేదంటే లేవండి"అనే ధోరణితో వార్డెన్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

**అధికారుల కళ్లుమూసుకుపోయారా?**

ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతియేటా కోట్లు ఖర్చు చేస్తోంది. కానీ, ఆ నిధులు సరైన ప్రయోజనం కలిగించకుండా మధ్యలోనే కొందరు అధికారుల, వార్డెన్ల చేతుల్లో మాయమవుతున్నాయి. ఈ దారుణాలపై ఇప్పటికీ అధికారులు ఎందుకు స్పందించలేదు? ప్రభుత్వ విభాగాలు ఎందుకు తనిఖీలు చేపట్టలేదు? హాస్టళ్ల పరిస్థితి గమనించి అధికారులుస్పందించకపోతే, పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.
తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్ హాస్టళ్లలో విద్యార్థుల హక్కులను రక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. "విద్యార్థులు ఆకలితో నరకయాతన అనుభవిస్తుంటే, అధికారులు ఎందుకు చలించరు? హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందకపోతే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో పిడిఎస్యు హస్తక్షేపం తప్పదు" అని ఆయన హెచ్చరించారు.

**హాస్టళ్లను తక్షణమే తనిఖీ చేయండి!**

ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రతి హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ఆరోగ్యం పాడు కాకముందే సంబంధిత శాఖలు హాస్టళ్లను తనిఖీ నిర్వహించి, హాస్టళ్లలో జరుగుతున్న అక్రమాలను వెలికితీయాలి. లేదంటే,, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునఉద్యమానికిసిద్ధమవుతాయనిహెచ్చరిస్తున్నారు

# రాజ్యాంగపరంగా మహిళలకు కల్పించిన హక్కులను అమలు జరిపించుకోవడం కోసం ఉద్యమించాలి
## -ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి.12)జనసముద్రం న్యూస్





భువనగిరి పట్టణంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఐద్వా ఫౌండేషన్ డే సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 1981 మార్చి 12 న మద్రాస్ లో జరిగిన మొదటి మహాసభతో అఖిలభారత స్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడింది.
ప్రజాస్వామ్యం,సమానత్వం,స్త్రీ విముక్తి నినాదాలుగా అప్పటినుంచిపనిచేస్తూవచ్చింది.ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ,గ్రామాల్లోనూ ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళ ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యంగా పెట్టుకుంది.స్త్రీ,పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం,అట్లాగే ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం సమాజంలో ఉన్న అన్ని రకాల అనిచివేతలని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు.
చట్టపరంగా,రాజ్యాంగపరంగా స్త్రీలకు కల్పించిన హక్కులను అమలు జరిపించడం కోసం మనం ఉద్యమించాలని అన్నారు.
వరకట్నం,బాల్య వివాహాలు,బహు భార్యత్వం వంటి దురాచారాలనురూపుమాపడంకోసంపనిచేయాలని, అంటరానితత్వం,కుల తత్వం,మూఢనమ్మకాలు వంటివాటినుంచిమహిళలుగా,రైతులుగా,వ్యవసాయ కార్మికులుగా ఉన్నారని కాబట్టి వ్యవసాయ కార్మికుల రైతులహక్కులకోసంఉద్యమాలు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాని,టౌన్ కమిటీసభ్యురాలుఅంబటిలలిత,సునీత,మంజుల,పావని,అలివేలు,లక్ష్మి,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# రాయరావుపేటలోని సర్వేనెం.178లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేయాలి
## -సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్








యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి.12)జనసముద్రం న్యూస్:

బీబీనగర్ మండలం రాయరావుపేట పేదలకు 25 ఏళ్ల క్రితం 178 సర్వే నెంబర్ లో ఇంటి పట్టాలు ఇచ్చినస్థలంలోఅర్హులైనపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనిసిపిఎంజిల్లాకమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంరోజునసిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178 లో పేదలకు కేటాయించిన భూమిని పరిశీలించారు.
ఈ సందర్భంగాచంద్రారెడ్డి మాట్లాడుతూ రాయరావుపేట పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ ఇండ్ల నిర్మాణం చేపట్టలేదు.మధ్యన బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేదలు సొంత ఇండ్లకు నోచుకోలేదు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేస్తామని చెప్పిన విధంగా రాయరావుపేటలో ఇండ్లు లేని,ఇంటి జాగాలేని,ఒకే ఇంట్లో రెండు,మూడు కుటుంబాలు నివసిస్తున్న వారికి తక్షణమే ఇట్టి ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఇండ్ల నిర్మాణంచేపట్టుకుంటారనిఅన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండలకమిటీసభ్యులురేసురామచంద్రారెడ్డి ,పేదలుపోరుబోతులసత్యనారాయణ,మెట్టు వినోద్ కుమార్,రంగచిత్తంకుమార్,గద్దె రాజు,గద్దెయాదగిరి, మునిరిగానియాదయ్య,ఎరుకలఅంజయ్య,పండాలసాధం,గాడిఅంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు







జనసముద్రం న్యూస్ మార్చి 12: డిండి :- ప్రగ్మా,లాలిత్యం ప్రైవేట్ హాస్పిటల్స్ వనస్థలిపురం హైదరాబాద్ వారి సౌజన్యంతో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని లక్ష్య అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.పాఠశాలలోని బాల,బాలికలకు వైద్య పరీక్షలు చేసి,అవసరమైన వారికి మందులు రాసి ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతినిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ (జిఎం) కొండోజు శ్రీనివాసాచారి,చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ అన్వేష్,సంతోష్ చారి,మార్కెటింగ్ మేనేజర్ నవీన్ చారి,క్యాంపు కోఆర్డినేటర్ డి.మహేష్ గౌడ్,నర్సులు,పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్,గ్రామస్తులు తవిటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పాఠశాల ఉమ్మడి జిల్లా ఎంపిక పోటీలను ప్రారంభించిన డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 13
2025-26 విద్యా సంవత్సరం కొరకు ఆసిఫాబాద్ గిరిజన క్రీడ పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి క్రీడ పరీక్ష పోటీలను నిర్వహించారు
ఇందులో నాలుగు జిల్లాల నుండి 60, మంది నాలుగో తరగతి 80 మంది 5, 6,7,8,వ తరగతి బ్యాక్ లాగ్ కోసం బాలికలు పాల్గొన్నారు. కాగా 40 పిఈటిస్, 20 పేరెంట్స్ హాజరయ్యా రు.
ఈ క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు 9 అంశాలలో నిర్వహించడం జరిగింది.
అత్యంత ప్రతిభ కనబరిచిన , 40 మంది విద్యార్థినీలను అసిఫాబాద్ లోని గిరిజన క్రీడా పాఠశాలకు ఎంపిక చేయబడుతుందని గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి తెలిపారు
ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఏకైక బాలికల క్రీడా పాఠశాల ఈ అవకాశాన్ని సద్వినియోగం






చేసుకోవాలని తెలిపారు, అమ్మాయిలు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని వారు కొరరు, ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఆసిఫాబాద్ క్రీడా పాఠశాల మొదటి స్థానంలో ఉందని, ముందు ముందు క్రీడా పాఠశాల నుండి, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని వారు తెలిపారు
అలాగే మంచిర్యాల లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో తిర్యాని గిరిజన ఆశ్రమ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు గుండం లక్ష్మణ్ మిస్టర్ అదిలాబాద్ టైటిల్ ని సొంతం చేసుకున్నందుకు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి మరియు వ్యాయము ఉపాధ్యాయులు సన్మానించారు,
ఈ కార్యక్రమంలో ఏసీఎం ఓ పి ఉద్దవ్ , ఎ టీ డి ఓ చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు జంగు, మంచిర్యాల జిల్లా క్రీడల అధికారి బండ జీవ రత్నం ,పేటసెక్రెటరీకృష్ణమూర్తి,వ్యాయామా ఉపాధ్యాయుడు మధుసూదన్,శిక్షకులు విద్యాసాగర్, అరవింద్ ,తిరుమల్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు , షేకు, గుండం లక్ష్మణ్, వెంకటేష్ రాజేంద్ర ప్రసాద్, సుందర్ సింగ్, అరవింద్, సంగీత, గంగ భవాని, రాజ్ కుమార్, సంగీత, హీరాబాయ్ సుజాత, ఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు,

## అడవులు సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత - ఎఫ్ఆర్ఓ తేజస్విని.




జనసముద్రం న్యూస్ , కరకగూడెం , మార్చి 13
అడవులను కాపాడుకోవలసిన బాధ్యత అందరిదని ప్రతి పౌరుడు బాధ్యతగా అడవులను కాపాడుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కోరారు. బుధవారం పినపాక మండలం, కరక గూడెం మండలంలోని పలు ఆదివాసి గ్రామాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కొత్తగా చెట్లను నరికి పోడు చేయకూడదన్నారు.వన్యప్రాణులను కాపాడుకోవాలని, వన్యప్రాణుల వేట చేయవద్దని సూచించారు. అడవిలో నిప్పు పెట్టకూడదని అడవికి నిప్పు అడవులకే కాక వన్యప్రాణులకు ముప్పు తెస్తుందన్నారు. అటవీ హక్కుల చట్టాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. ఎవరైనా అడవులకు హాని కలిగిస్తే అటవీ శాఖ వారికీ తెలియపర్చి సమాజ శ్రేయస్సుకు, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. నేటి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని ప్రతిజ్ఞ చేయించారు. అడవులు ఉంటేనే సకాలం లో వర్షాలు పడతాయాని, భూగర్భజలాలు పెరుగుతాయని, స్వచమైన త్రాగునీరు లభిస్తుందని, మంచి ప్రాణవయువు లభించాలంటే పచ్చదనం ఆవశ్యకత ఉందని అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు సూరయ్య, ఏడుకొండలు, రాందాసు, బీట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పోలీసుస్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ సీపి గౌస్ ఆలం, ఐపీఎస్"




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్. తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.
రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడిగ బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి.



జనసముద్రం న్యూస్, పినపాక,మార్చి 13.
పినపాక మండలం, బయ్యారం గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితి పార్టీ మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి ని పినపాక మండల నూతన తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు బి. దేవదానం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది.
ఈ సందర్భంగా పినపాక మండలం,తెలంగాణ జన సమితి నూతన మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను పినపాక మండల అధ్యక్షులుగ నియమించడం జరిగింది అన్నారు, పార్టీలో నన్ను గుర్తించిన అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో క్రమం తప్పకుండా శాయ శక్తుల కృషి చేసి పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన తెలియజేశారు, మండలంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించడం కోసం కృషి చేస్తామన్నారు, త్వరలోనే ప్రొఫెసర్ కోదండరాం, జిల్లా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని కలవనున్నట్లు తెలిపారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్..



మార్చి 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బూరుగు పెద్ద మల్లయ్య స్మారక దేవరకొండ డివిజన్ స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ సోమవారంప్రారంభమైబుధవారంముగిసాయి. .హెూరా హెూరిగా సాగిన ఈ క్రీడాలలో చింతపల్లియంసిసి మొదటి బహుమతి 30వేల రూపాయలు, షీల్డ్ బూరుగు పెద్దమల్లయ్య జ్ఞాపకార్థం ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవి కుమార్ వారి సహకారం తో చింతపల్లి ఎస్ఐ యాదయ్య, అందజేయడం జరిగింది.. రెండవ బహుమతి చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20.000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అందజేయడం జరిగింది, టోర్నమెంట్ బెస్ట్ స్పైకర్, బెస్ట్ షట్లర్లకు రాఘవేంద్ర ఏజెన్సీఎస్( ఫర్టిలైజర్స్) వారి సహకారంతో 3000 రూపాయలు జ్ఞాపికలను అందజేయడం జరిగింది.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రెస్ కమిటీ సభ్యులను అభినందించారు..
ఈ కార్యక్రమంలో చేట్లపల్లి హరిప్రసాద్, సదానందం, ఎల్లంకి అశోక్, వందనపు ఆంజనేయులు, నరసింహ, గోవింద్ యాదగిరి, కిషన్, ప్రెస్ ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పంపిణీ



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 13 మెదక్ జిల్లా చిన్నశంకరంపేటమండలంలోని చందంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను తాజా మాజీ వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శెరి స్వామి అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్, సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు





జనసముద్రం న్యూస్ మార్చి 12: డిండి :- మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని నల్లగొండ జిల్లా డిండి మండలంలోని సింగరాజుపల్లి,బొగ్గులదోన మాజీ సర్పంచ్ లు పొనుగోటి రవీందర్ రావు,తండు కవిత చంద్రయ్య లు అన్నారు.
పెండింగ్ బిల్లులను చెల్లించాలని శాంతియుత నిరసనకు ఛలో అసెంబ్లీకు పిలుపునిచ్చిన నేపథ్యంలోబుధవారం కార్యక్రమానికి వెళ్లకుండా డిండి పోలీసులు ముందస్తుగా మాజీ సర్పంచ్ లను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు అన్నారు.

## కూకట్పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాని ఆవిష్కరించిన : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 13
కూకట్పల్లి పరిధిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం రోజున ఉదయం కూకట్పల్లి నియోజకవర్గం లోని జనసేన పార్టీ ఆఫీస్ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి జనసేన పార్టీ జెండా ఆవిష్కరించరు.
ఈ సందర్భంగా ప్రేమ కుమారు జన సైనికులకు ,వీర మహిళలకు ,ప్రజలకు అందరికీ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 14 తారీకున పిఠాపురం చిత్రాడ లొ జరుగుతున్న జనసేన సభా వేదికకు తెలంగాణ రాష్ట్రం కూకట్పల్లి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బయలుదేరుతున్నామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ ప్రసాదం అందజేసిన ఉత్సవ కమిటీ



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 13)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా స్వామి వారి కల్యాణ ప్రసాదం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డికి మరియు రెడ్డి శిరీష్ రెడ్డి లకు అందజేయడం జరిగింది..

## పంచముఖ ఆంజనేయ స్వామి దక్షిణామూర్తి వాళ్ళ దివ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 13
కూకట్పల్లి పరిధిలో కెపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి వార్ల దేవాలయంలో బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అఖిల భారత హనుమద్దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ వారి సమక్షంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన హెూమం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివార్ల దర్శనం చేసుకున్నారు . మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు . అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ చౌదరి , రామారావు మరియు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ అప్పారావు, శివ చౌదరి, నలినికాంత్, రమణ, రజిత ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ 25% ప్రభుత్వ ఇస్తున్న రాయితీని ప్రజలు వినియోగించుకోవాలి.

### సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలతో ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పిస్తున్న సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 12
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎల్.ఆర్.ఎస్ రాయితీని 25% వరకు తగ్గిస్తున్నట్టుగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీని ప్రజలకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూనటువంటి అధికారి సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ ఈ నెల మార్చి31 వరకు ప్రభుత్వ 25% రుసుము రాయితీ కల్పించడం జరిగింది.లేఔట్ లేకుండా కొన్ని ప్లాట్లు అమ్మి ఇంకా మిగిలిన ప్లాట్లు అమ్ముకోకపోని 2020 లో ఎవరైతే ఎల్.ఆర్.ఎస్ అప్లై చేశారో వారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు ఎల్.ఆర్.ఎస్ కట్టి 25% రాయితీ కూడా పొందే అవకాశం ఉంది. కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొగలరు. దీనివల్ల ప్రజలు బ్యాంకు లోను సదుపాయం కూడా పొందే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన 25% రాయితీని పొంద్ది ఎల్.ఆర్. ఎస్ కట్టుకోగలరు. ప్రజలకు సబ్ రిజిస్టర్ కోరడం జరిగింది.
ఇట్టివిషయాన్నిప్రజలుగమనించి,అందరూ,ఉపయోగించుకోగలరని మహబూబాబాద్ జిల్లా వాసులకు సబ్ రిజిస్టర్ గా తెలియచేయడం జరుగుతుంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ ప్రసాదం అందజేసిన ఉత్సవ కమిటీ



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 13)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రహీం ఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా స్వామి వారి కల్యాణ ప్రసాదం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డికి అందజేయడం జరిగింది.


## పిల్లలకు డ్రాయింగ్ కళ సృజనాత్మకతనూ పెంపొందించాలి

- షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్
- ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 13
మహబూబాబాద్ లో కమ్యూనిటీ హాల్ నందు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా గ్రామాలలో ఉన్న అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పిల్లలని ఎంపిక చేసి వారి యొక్క నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసే ప్రదర్శనలో భాగంగా ఉత్తమ ప్రదర్శననూ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వారి యొక్క నైపుణ్యాన్ని బయటికి చూపే కార్యక్రమంలో భాగంగా, రంగుల కళ గురించి పెయింటింగ్ కలలో పిల్లలకు డ్రాయింగ్స్ పెయింటింగ్ అలాగే 2డి, 3డి క్రియేటివిటీని నేర్పించడం జరిగింది. పిల్లలో గల సృజనాత్మకతను పెంపొందించడానికి పలు రకాల ఆక్టివిటీస్లను, కార్యక్రమాలు ప్రథం సంస్థ వాళ్లు అవగాహన కల్పించడానికి శిక్షణ ప్రతి సంవత్సరం, కొన్ని పాఠశాలలు ఎంపిక చేసి వారికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రథమ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ స్రవంతి, సరిత, క్రియేటివిటీ క్లబ్ కో-ఆర్డినేటర్ మల్లయ్య, షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గప్రసాద్ లు పిల్లల నైపుణ్యాన్ని చూసి, వారికి ప్రోత్సాహంగా ఉండే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివరించారు.

## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 12)జనసముద్రంన్యూస్
బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామానికి చెందిన పాండల శంకర్ గౌడ్,రమేష్ గౌడ్ ల మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుపొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,బండారు ఆగమయ్య గౌడ్,నాయకులు భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ,రవి గౌడ్,సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.